నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

EVENING EDITION
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
గురువారం
19 సెప్టెంబర్ 2024
పేజీలు: 02





# జానీ మాస్టర్ అరెస్ట్

## బెంగళూరులో అదుపులోకి తీసుకున్న పోలీసులు?

### జానీ మాస్టర్‌ను హైదరాబాద్ తరలిస్తున్న పోలీసులు..

గత మూడు రోజులుగా అజ్ఞాతనంలో ఉన్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌ను అదుపులోకి తీసుకున్నారు హైదరాబాద్ SOT పోలీసులు. బెంగుళూరులో అతడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు హైదారాబాద్ కు తీసుకువస్తున్నట్లు సమాచారం. కాగా జానీ మాస్టర్ విదేశాల్లో ఉన్నారని.. అలాగే నార్త్ రాష్ట్రాల్లో ఉన్నారని ఇప్పటివరకు ప్రచారం జరిగింది. తాజాగా అతడిని బెంగుళూరులో అరెస్ట్ చేశారు. పోలీసులు. మొత్తం నాలుగు బృందాలు జానీ మాస్టర్ కోసం గాలింపు చేపట్టగా.. ఈరోజు ఉదయం బెంగుళూరులో అతడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు హైదరాబాద్ తరలిస్తున్నారు. మరోవైపు జానీ మాస్టర్ పోక్సో కేసు నమోదు చేశారు పోలీసులు. జానీ మాస్టర్‌పై కేసులో నార్సింగి పోలీసుల విచారణ కొనసాగుతోంది..జానీ లైంగికంగా వేధిస్తున్నాడని మహిళా కొరియోగ్రాఫర్ ఫిర్యాదు చేసింది.. అత్యాచారంతో పాటు బెదిరించి గాయపరిచారని ఆరోపించింది. అవుట్‌డోర్ షూటింగుల్లో లైంగికంగా వేధించారని నార్సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది బాధితురాలు. ఫిర్యాదుతో పోలీసులు జానీపై 376, 506, 323 (2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఘటన నార్సింగి పరిధిలో జరగడంతో కేసుని అక్కడికి బదిలీ చేశారు. ఔట్ డోర్ షూటింగులలో తనపై అత్యాచారం



చేశాడని ఫిర్యాదులో యువతి పేర్కొంది. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కి కేసును ట్రాన్స్‌ఫర్ చేశారు. 2019లో కాల్ చేసి తన గ్రూపులో చేర్చుకుంటానన్నారని... అప్పటి నుంచి ఆయన టీమ్‌లో పనిచేస్తున్నట్టు బాధితురాలు తెలిపింది. చెన్నై, ముంబైలలో ఔట్ డోర్ షూటింగ్స్‌లతో పాటు హైదరాబాద్ నార్సింగిలోని తన ఇంటిలో కూడా జానీ మాస్టర్ లైంగిక దాడి చేశాడని పేర్కొంది. తన ఇంటికి వచ్చి జానీ మాస్టర్ భార్య కూడా దాడి చేసిందని వాపోయింది. ప్రస్తుతం జానీపై లైంగిక వేధింపుల కేసులో విచారణ స్పీడందుకుంది. ఇప్పటికే 376, 506, 323 (2) సెక్షన్ల కింద కేసు ఫైల్ చేశారు నార్సింగ్ పోలీసులు. బాధితురాలిని ఆమె ఇంట్లో మూడు గంటల పాటు ప్రశ్నించారు. తనను లైంగికంగా వేధించాడని.. ప్రతిఘటిస్తే అవకాశాల్లేకుండా చేస్తానని బెదిరించాడని.. మతం మార్చుకొని తనను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేశాడని.. జానీ మాస్టర్ ఆయన భార్య తన ఇంటికి వచ్చి తనపై దాడి చేశారని.. ఇవీ ఆరోపణలు బాధితురాలి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసిన పోలీసులు ఆమెను భరోసా సెంటర్‌కు తరలించారు. మరో వైపు జానీ మాస్టర్ కేసుపై 'లవ్ జిహాద్' ఆరోపణలు చేశారు బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి. బాధిత అమ్మాయికి న్యాయం జరిగేవరకు బీజేపీ అండగా ఉంటుందన్నారు. మరోవైపు జానీ మాస్టర్‌పై చర్యలకు తెలుగు సినీ ఇండస్ట్రీ స్వరం పెంచుతోంది. ఇటు పోలీసులు...అటు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఏర్పాటు చేసిన ప్యానెల్.. తాజా వివాదంపై విచారణ చేపడుతున్నాయి.



## మోదీనే నం.1

ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఇంట్రెస్టింగ్ ట్వీట్స్ చేస్తుంటారు. దీంతో ఆయన గురించి తెలుసుకునేందుకు అభిమానులు ఆసక్తిచూపుతారు. ఈ ఏడాది Xలో జనవరి – ఆగస్టు వరకు అత్యధిక మంది మాట్లాడుకున్న వ్యక్తిగా మోదీ నిలిచారు. ఆయన తర్వాత విరాట్ కోహ్లీ(2), రోహిత్ (3), విజయ్ (4), యోగీ ఆధిత్యనాథ్ (5), రాహుల్ గాంధీ (6), ధోనీ (7), షారుఖ్ ఖాన్(8), పవన్ కళ్యాణ్ (9), ఎన్టీఆర్ (10) ఉన్నారు.



## సీబీఐ విచారణ వేయండి

### అంబటి రాంబాబు

తిరుమల లడ్డూ ప్రసాదంపై సీఎం చంద్రబాబు దుర్మార్గపు ఆరోపణ చేయడం సరికాదని మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. దమ్ముంటే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. 'రాజకీయ లబ్ధి కోసం మరీ ఇంత నీచానికి దిగజారుతావా చంద్రబాబు' అని వైసీపీ ట్వీట్ చేసింది. కాగా, నెయ్యికి బదులు జంతువుల కొవ్వుతో లడ్డూలు తయారుచేశారని చంద్రబాబు నిన్న వ్యాఖ్యానించారు.




## ఘోర అపచారానికి పాల్పడిన నీచులెవరో తేల్చండి: షర్మిల

తిరుమలను అపవిత్రం చేస్తూ టీడీపీ, వైసీపీలు నీచ రాజకీయాలు చేస్తున్నాయని ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల ఫైరయ్యారు. 'లడ్డూ ప్రసాదంలో నెయ్యికి బదులు జంతువుల నూనెలు వాడారన్న సీబీఎన్ వ్యాఖ్యలు తిరుమల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయి. మీ ఆరోపణల్లో రాజకీయ కోణం లేకుంటే తక్షణం ఉన్నతస్థాయి కమిటీ వేయండి. లేదా సీబీఐతో విచారణ జరిపించండి. ఘోర అపచారానికి పాల్పడిన నీచులెవరో తేల్చండి' అని ట్వీట్ చేశారు.



## జనసేనలో చేరనున్న మాజీ ఎమ్మెల్యే ఉదయభాను

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట వైసీపీ మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను జనసేనలో చేరికకు రంగం సిద్ధమైంది. ఈ నెల 22న ఆయన పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరనున్నారు. రేపు కార్యకర్తలతో సమావేశం కానున్నారు. ఉదయభాను మూడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ప్రభుత్వ విప్‌గా పని చేశారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి సైతం ఈ నెల 22న జనసేనలో చేరే అవకాశం ఉంది.



## 21న ఢిల్లీ సీఎంగా అతిషి ప్రమాణం..!

ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు అతిషి మర్లేనా ఈ నెల 21న ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రమాణ స్వీకారం విషయంపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమాచారం ఇచ్చారు. అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం సిఎం పదవికి రాజీనామా చేయడం, అతిషిని కొత్తగా సీఎంగా ఎన్నుకోవడం తెలిసిందే. కొత్త ప్రభుత్వంలో ఎవరికి కేబినెట్‌లో చోటు దక్కుతుందనే చర్చ జోరుగా సాగుతుంది. కేబినెట్‌లో పాత మంత్రులతో పాటు మరో కొత్త ముఖాలకు సైతం ఛాన్స్ దక్కే అవకాశం ఉందని భావిస్తున్నారు. కేబినెట్‌లో ఖాళీగా ఉన్న పదవులపై ప్రాంతీయ, కుల సమీకరణాలు సమతూకంపై పార్టీ కసరత్తు చేస్తున్నది. షెడ్యూల్డ్ కులానికి చెందిన ఒకరికి మరొకరికి అవకాశం దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే, ప్రస్తుత మంత్రివర్గాన్ని మార్చేందుకు సిఎం సానుకూలంగా లేరనే సమాచారంతో ప్రస్తుత మంత్రులకు మంత్రివర్గంలో చోటు దక్కవచ్చని భావిస్తున్నారు. కేబినెట్ బెర్తుల కోసం పలువురు ఎమ్మెల్యేలు రేసులో ఉన్నారు. సోమనాథ్ భారతి, దుర్గేష్ పాఠక్, సంజీవ్ ఝా, దిలీప్ పాండే, మహేంద్ర గోయల్ జనరల్ కేటగిరిలో పోటీలో ఉన్నారు.




## టెట్ అభ్యర్థులకు అలర్ట్

టెట్ అభ్యర్థులకు ఇవాళ్టి నుంచి ఆన్‌లైన్‌లో నమూనా టెస్టులు అందుబాటులోకి రానున్నాయి. https://cse.ap.gov.in/లో ప్రాక్టీస్ చేసుకోవచ్చు. దీనివల్ల అక్టోబర్ 3 నుంచి జరిగే పరీక్షలను ఇబ్బంది లేకుండా రాసే వీలుంటుంది. ఈ నెల 22 నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈసారి టెట్‌కు 4.27లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే.




## సారా హాట్ ట్రీట్

పటౌడీ వారసురాలు, ఖాందాన్ కుమార్తె సారా అలీ ఖాన్ కొత్త ఫోటోలను చూస్తే బార్బీ బొమ్మకు చెల్లెలివా అన్నట్టు ఉంది. ఆ ఫోటోల్లో ఆమె హాట్ అని కాంప్లిమెంట్స్ వస్తున్నాయి. బాలీవుడ్ ముద్దుగుమ్మల్లో ఫిట్‌నెస్ అంటే ప్రాణాలిచ్చేసే హీరోయిన్ సారా అలీ ఖాన్. ప్రతి రోజూ జిమ్‌కి వెళ్లక పోతే సారాకి రోజే గడవదు. అందుకే ఎప్పుడూ అంత ఫిట్‌గా కనిపిస్తూ ఉంటుంది. తాజాగా బికినీలో ఈ బ్యూటీ అందాలు ఆరబోసింది.బికినీలో బాలీవుడ్ బ్యూటీ హాట్ ట్రీట్.. సారా లేటెస్ట్ పిక్స్ హీరోయిన్ కాకముందు సారా అలీ ఖాన్‌ను చూస్తే అసలు ఎవరూ గుర్తుపట్టరు. ఎందుకంటే అంత బొద్దుగా ఉండేది ఈ ముద్దుగుమ్మ. కానీ హీరోయిన్ కావాలనే కోరికతో అంత వెయిట్‌ను కష్టపడి తగ్గించి సన్నజాజిలా మారిపోయింది. ఆ తర్వాతి నుంచి ఒక్కసారి కూడా జిమ్‌కి వెళ్లకుండా సారాకి రోజు గడవదు. అందుకే బాలీవుడ్‌లో ఉన్న హీరోయిన్లలో సారా ఫిట్‌నెస్‌కి స్పెషల్ ఫ్యాన్స్ ఉన్నారు. తాజాగా ఈ బ్యూటీ బికినీలో అందాల జాతర చేసింది. ఈ పిక్స్‌పై మీరూ ఓ లుక్కేయండి.

## దేవర వేటకు బానిసగా బాక్సాఫీస్..!

దేవర.. ప్రస్తుతం టాలీవుడ్‌లో ఎవరిని టచ్ చేసినా ఈ మాటే వినిపిస్తుంది. దేవర ఎక్కడ ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తున్నాడా.. రిలీజ్‌కి ముందే 'ఇదెక్కడి మాస్ మావా' అంటూ చర్చలు జరుపుతున్నారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ జూ.ఎన్టీఆర్ విధ్వంసానికి ఇంకా వారం రోజులకిపైగా సమయం ఉన్నా, బాక్సాఫీస్ బానిసగా మారి సలాం కొడుతోంది. ముఖ్యంగా ఓవర్సీస్‌లో దేవరోడి ఊచకోత ఏమాత్రం తగ్గకుండా ఉంది. అక్కడ సినిమా రిలీజ్‌కి ముందే ప్రీ-సేల్స్ రూపంలో దేవర రక్తపాతం సృష్టిస్తున్నాడు. సినిమా రిలీజ్‌కి ఇంకా 8 రోజుల సమయం ఉన్నప్పటికీ 50వేలకు పైగా టికెట్లు అమ్ముడవ్వడం సాధారణ విషయం కాదు. అటు కలెక్షన్స్ రూపంలోనూ ఈ సినిమా రిలీజ్ నాటికి 2 మిలియన్ డాలర్ల మార్క్ టచ్ చేయడం ఖాయమని సినీ విశ్లేషకులు అంటున్నారు.



సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM



## తెలంగాణలో వినియోగదారులకు షాక్..
# పెరగనున్న కరెంట్ ఛార్జీలు?

విద్యుత్ పంపిణీ సంస్థలు తమ లోటు రూ. 1200కోట్లు పూడ్చుకోవడానికి కరెంట్ ఛార్జీలు పెంచాలంటూ ప్రతిపాదించాయి. ఇళ్లకు 300యూనిట్లు దాటితే స్థిరఛార్జీ కిలోవాట్ కు 40 రూపాయలు పెంచాలంటూ.. అలాగే పరిశ్రమలకు అన్ని ఒకే కేటగిరీ కింద బిల్లు ఇవ్వడానికి ప్రతిపాదించాయి. ప్రభుత్వం గృహజ్యోతి కింద 200 యూనిట్లు ఫ్రీగా ఇస్తుండటం.. 299 యూనిట్ల లోపు ఎలాంటి పెంపు లేకపోవడంతో.. 300 యూనిట్లు దాటి వాడే వారికి భారీగా కరెంట్ బిల్లులు పెరగనున్నాయి. ఇళ్లకు వాడుకునే కరెంటు నెలకు 300 యూనిట్లు దాటితే కిలోవాట్‌కు స్థిరఛార్జీని ప్రస్తుతం రూ.10 వసూలు చేస్తుండగా, రూ.50కి పెంచడానికి అనుమతించాలని డిస్కంలు కోరాయి. ప్రభుత్వం గృహజ్యోతి కింద నెలకు 200 యూనిట్లలోపు కరెంట్ వాడుకునే ఇళ్లకు ఉచితంగా సరఫరా చేస్తోంది. అలాగే 299 యూనిట్ల వరకు వాడుకునే ఇళ్లకు ఎలాంటి స్థిరఛార్జీ పెంపు ఉండదు. రాష్ట్రంలో మొత్తం 1.30 కోట్లకు పైగా ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు ఉండగా వీటిలో 300 యూనిట్లలోపు వాడుకునేవారు 80 శాతానికి పైగా ఉన్నారు. దీని వల్ల ప్రజలపై పెద్దగా స్థిరఛార్జీ పెంపు భారం పడదని డిస్కంలు చెబుతున్నాయి. ప్రస్తుతం హెచ్‌టీ పరిశ్రమల జనరల్ కేటగిరీలో మూడు రకాల కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో 11 కేవీ సామర్థ్యంతో కనెక్షన్ తీసుకున్న పరిశ్రమ వినియోగించుకున్న కరెంట్‌కు యూనిట్‌కు 7.65 రూపాయల చొప్పన వసూలు చేస్తున్నారు. 33 కేవీ సామర్థ్యంతో కనెక్షన్ తీసుకుంటే 7.15 రూపాయల చొప్పన, 132 కేవీ అయితే 6.65 రూపాయల చొప్పన వసూలు చేస్తున్నారు. ఇకపై అన్ని కేటగిరీల పరిశ్రమల నుంచి యూనిట్‌కు 7.65 రూపాయల చొప్పనే వసూలుకు అనుమతించాలని డిస్కంలు కోరాయి. పరిశ్రమల నుంచి కిలోవాట్‌కు రూ.475 చొప్పన వసూలు చేస్తున్న స్థిరఛార్జీని రూ.500లకు పెంచాలని కోరాయి.



# హైదరాబాద్ మెట్రో ఎక్స్ అకౌంట్ హ్యాక్


హైదరాబాద్ మెట్రో ఎక్స్ అకౌంట్ హ్యాక్‌కు గురైంది. దీనిపై మెట్రో యాజమాన్యం కీలక ప్రకటన చేసింది. తమ ఎక్స్ హ్యాండిల్ @ltmhyd హ్యాక్ అయిందని, అకౌంట్‌ను సంప్రదించేందుకు ఎవరూ ప్రయత్నించవద్దని కోరింది. ఖాతాను త్వరగా పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టామని వెల్లడించింది. త్వరలో మీకు సమాచారం అందిస్తామని పేర్కొంది. అప్పటి వరకు అందులో వచ్చే పోస్టుల పట్ల జాగ్రత్త వహించాలని ప్రయాణికులకు సూచించింది. సోషల్ మీడియాలో హైదరాబాద్ మెట్రో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. వచ్చిన ప్రతి సందర్భాన్ని వాడుకొని ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేస్తుంది. ఆఫర్లు తెలియజేస్తుంది. అలాంటి ఎక్స్ అకౌంట్ హ్యాక్ అవ్వడంతో షాక్ అయింది. అయితే అందులో వచ్చిన సమాచారాన్ని నిజమని నమ్మి ప్రజలు మోసపోయే ప్రమాదం ఉందని గ్రహించి ఈ అలర్ట్ మెసేజ్ పంపించింది. ప్రస్తుతం ఈ పోస్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది.

## పేజర్లు, వాకీటాకీ పేలుళ్లు..
# 32 మంది మృతి, 3 వేల మందికి గాయాలు


అనూహ్య పేలుళ్లతో లెబనాన్‌ను వణికిపోతున్నది. వరుసగా పేజర్లు, వాకీటాకీలు, రేడియోలు పేలిపోతున్నాయి. దీంతో మృతుల సంఖ్య క్రమంగా పెరిగతున్నది. దేశవ్యాప్తంగా రెండు రోజుల్లో ఇప్పటివరకు 32 మంది మరణించగా, 3,250 మంది గాయపడ్డారు. పేజర్లు పేలిన ఘటనలో 12 మంది మృతిచెంగా, వాకీటాకీల పేలుళ్లలో మరో 20 మంది చనిపోయారు. స్మార్ట్‌ఫోన్‌లు, ఇంటర్‌కామ్‌లు, సోలార్ ప్యానళ్లు సైతం పేలిపోతున్నట్టు స్థానికులు చెప్తున్నారు. రాజధాని బీరుట్ సహా తూర్పు, దక్షిణ లెబనాన్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో హెజ్బొల్లా సభ్యులే లక్ష్యంగా ఏకకాలంలో ఈ పేలుళ్లు సంభవించాయి. ఇజ్రాయెలే ఈ దాడులకు దిగిందని భావిస్తున్నామని లెబనాన్ ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఈ పేలుళ్ల ఘటనలో మరణాల సంఖ్యల మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పకొచ్చారు. ఈ పరిణామాల నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నారు. కాఆ, లెబనాన్‌లో పేలిన వాకీటాకీలు జపాన్‌తో తయ్యారయ్యాయి. వాటిపై ఐకామ్ అని ఉన్నది. ఐకామ్ అనేది రేడియో కమ్యూనికేషన్స్, టెలిఫోన్ల కంపెనీ. అయితే లెబనాన్‌లో పేలిన వాకీటాకీల ఉత్పత్తిని 2014లోనే నిలిపివేశామని ఐకామ్ వెల్లడించింది. పేలుళ్లు జరిగిన టూవే రేడియో పరికరాలపై ఐకామ్ అని ఉన్నట్లు ప్రపంచ మీడియా పేర్కొన్నదని.. వాటిపై తాము దర్యాప్తు జరుతున్నామని ప్రకటించింది. ఈ ఘటన చుట్టూ నిజానిజాలను తేల్చుతామన్నారు. త్వరలో దీనికి సంబంధించిన వివరాలను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నది.

## అతిగా యాంటీబయోటిక్‌ల వాడకం..
## 2050 నాటికి 4 కోట్ల మంది
# మరణించే ఛాన్స్

యాంటీబయోటిక్‌ల వినియోగం ఎక్కువైంది. అయితే వాటి వాడకం వల్ల రోగ నిరోధక శక్తి నశిస్తున్నది. యాంటీబయోటిక్ రెసిస్టెంట్ ఇన్‌ఫెక్షన్ల వల్ల 2050 నాటికి సుమారు 4 కోట్ల మంది మరణించే అవకాశాలు ఉన్నట్లు శాస్త్రవేత్తలు అంచనా వేశారు. ద లాన్సెట్‌లో దీనికి సంబంధించిన రిపోర్టును పబ్లిష్ చేశారు. ప్రస్తుతం యాంటీబయోటిక్‌ల వాడకం పెరిగిందని, రాబోయే దశాబ్ధాల్లో ఇది మరింత పెరిగే అవకాశం ఉన్నదని, దీంతో మరణాల సంఖ్య కూడా పెరిగే ఛాన్స్ ఉన్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. వాషింగ్టన్ యూనివర్సిటీకి చెందిన హెల్త్ ఇన్స్‌టిట్యూట్ డైరెక్టర్ క్రిస్టోఫర్ జేఎల్ ముర్రే రిపోర్టును తయారు చేశారు. సమస్య చాలా తీవ్రంగా ఉందని ఆయన తన నివేదికలో పేర్కొన్నారు. యాంటీబయోటిక్ రెసిస్టెన్స్ ఇన్ఫెక్షన్ల వల్ల సాధారణ రోగాలను నయం చేయడం కష్టంగా మారుతోందని, దీంతో వైద్య విధానం రిస్కీగా మారినట్లు పరిశోధకులు పేర్కొన్నారు. వృద్ధులు ఏఎంఆర్ మరణాలకు బలవుతున్నట్లు తెలిపారు. వాళ్లకు ఇన్‌ఫెక్షన్ రేటు అధికంగా ఉన్నట్లు చెప్పారు. 52 కోట్ల డేటా పాయింట్లను స్టడీ చేశారు. డిస్‌చార్జ్ రికార్డులు,



ఇన్సూరెన్స్, డెత్ సర్టిఫికేట్ల ఆధారంగా 204 దేశాల్లో స్టడీ నిర్వహించారు. యాంటీ మైక్రోబియల్ రెసిస్టాన్స్ మృతుల సంఖ్య రోజు రోజుకూ పెరిగే అవకాశాలు ఉన్నట్లు రిపోర్టులో అభిప్రాయపడ్డారు. రాబోయే 25 ఏళ్లలో 3.9 కోట్ల మంది మరణిస్తారని, ఇది సగటున నిమిషానికి మూడు మరణాలు అవుతుందని లాస్ ఏంజిల్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కెవిన్ ఇకుటా స్టడీలో తెలిపారు. 1990 నుంచి 2001 మధ్య కాలంలో అయిదేళ్ల చిన్నారుల్లో ఏఎంఆర్ మరణాలు 50 శాతం తగ్గిపోగా, 70 ఏళ్లు దాటిన వారిలో 80 శాతం మరణాలు పెరిగినట్లు అధ్యయనంలో అంచనా వేశారు. 2050 నాటికి పిల్లల్లో ఏఎంఆర్ మరణాలు తగ్గిపోగా, వృద్ధుల్లో మాత్రం రెండింతలు పెరగనున్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. ఏఎంఆర్ మరణాల్లో దక్షిణాసియాలోనే 1.2 కోట్ల మంది మరణించే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేశారు. బ్యాక్టీరియా రెసిస్టెన్స్ అంశంలో.. యాంటీబయోటిక్‌ల వినియోగాన్ని పెంచడమో లేక తప్పుగా వాడడం వల్ల అనర్థాలు జరిగే అవకాశాలు ఉన్నట్లు భావిస్తున్నారు.



## నర్సింగ్ విద్యార్థిని శ్రుతిది ఆత్మహత్యే..
# తేల్చిన పోలీసులు

గచ్చిబౌలిలోని ఓ హోటల్‌లో నర్సింగ్ విద్యార్థిని అనుమానాస్పద రీతిలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ కేసులో మిస్టరీని పోలీసులు ఛేదించారు. శృతిది రేప్ అండ్ మర్డర్ కాదని.. ఆమె బలవన్మరణానికి పాల్పడిందని పోలీసులు తేల్చారు. ఈ నెల 16న జడ్చర్లకు చెందిన నర్సింగ్ విద్యార్థిని శ్రుతి (23) గచ్చిబౌలిలోని రెడ్ స్టోన్ హోటల్లో ఫ్యాన్‌కు ఉరివేసుకున్న స్థితిలో కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులు క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు. హోటల్ రూమ్‌లో బీర్ బాటిళ్లు, గోడలకు రక్కపు మరకలు ఉండడం, అంతా చిందరవందరగా ఉండటంతో గొడవ జరిగి ఉంటుందని అనుమానించారు. మరోవైపు.. శ్రుతిపై హత్యాచారం జరిగిందని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపించారు. దర్యాప్తు చేసిన పోలీసులు ఆమెది ఆత్మహత్యేనని నిర్ధారించారు. ఆమె గత కొంతకాలంగా జీవన్ అనే వ్యక్తితో ప్రేమలో ఉందని, అయితే పెండ్లికి అతడు నిరాకరించాడని తెలిపారు. దీంతో మాట్లాడుకునేందుకు ఇద్దరూ హోటల్‌కు వెళ్లారని, అక్కడ మాటామాటా పెరిగి.. ఇద్దరూ గొడవ పడ్డారని చెప్పారు. జీవన్ తన తన ఫ్రెండ్ గదికి వెళ్లిపోగా, శ్రుతి పక్కనే ఉన్న మరో గదిలోకి వెళ్లి ఉరేసుకుందని పేర్కొన్నారు. జీవన్‌ను కస్టడీలోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు.

## 'జమిలి'కి రాష్ట్రాలు
# అంగీకరిస్తాయా?

జమిలి ఎన్నికలు జరగాలంటే కీలక రాజ్యాంగ సవరణలతో పాటు రాష్ట్రాల సమ్మతి కూడా అవసరం. జమిలికి 14 రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదిస్తూ తీర్మానం చేయాల్సి ఉంటుంది. ఈ విషయంలో ఎన్డీయేకి ఇబ్బందులు లేనట్టే కనిపిస్తోంది. ప్రస్తుతం దేశంలో 20 రాష్ట్రాల్ని ఎన్డీయే మిత్రపక్షాలు పాలిస్తున్నాయి. అందులో 13 రాష్ట్రాల్ని బీజేపీ సొంతంగా ఏలుతోంది. దీంతో ఈ విషయంలో ఎన్డీయేకి ఆటంకాలు ఎదురయ్యే పరిస్థితి లేదు.




## ఈసారి రక్తపాతంతో
# రాబోతున్న శర్వానంద్

మన టాలీవుడ్ టాలెంటెడ్ హీరోస్ లో ఒకరైన ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా నటించిన రీసెంట్ చిత్రం "మనమే" తో పలకరించిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రం తర్వాత శర్వానంద్ నుంచి మరిన్ని చిత్రాలు రాబోతుండగా ఇన్ని రోజులు చాలా వరకు క్లాస్ గానే కనిపించిన శర్వా ఈసారి మాత్రం రక్తపాతంలో కనిపించనున్నట్టుగా ఇప్పుడు కన్ఫర్మ్ అయ్యింది. మన టాలీవుడ్ లో ఉన్నటువంటి మాస్ దర్శకుడు సంపత్ నంది కాంబినేషన్ లో ఇపుడు సాలిడ్ అప్డేట్ ని మేకర్స్ అందించారు. శర్వానంద్ కెరీర్ లో 38వ సినిమాగా అది కూడా ఒక వైలెన్స్ బ్లడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కించనున్న సినిమాలో శర్వానంద్ కనిపించనున్నాడు. ఇక ఈ చిత్రానికి భీమ్స్ సంగీతం అందిస్తుండగా శ్రీ సత్య సాయి ఆర్ట్స్ వారు నిర్మాణం వహిస్తున్నట్టుగా ఇప్పుడు తెలిపారు. మరి కంప్లీట్ మాస్ లో ఛార్మింగ్ స్టార్ ఎలాంటి ట్రీట్ ని అందిస్తాడో చూడాలి.



## పింక్ బికినీలో నిక్కి తంబోలి
# అందాల హోయలు

మోడల్ గా కెరీర్ ప్రారంభించిన అతి కొద్ది కాలంలోనే నిక్కీ తంబోలి చీకటిగదిలో చితక్కొట్టుడు సినిమాలో హీరోయిన్ గా అవకాశం దక్కించుకుంది. మాజీ బిగ్ బాస్ కంటెస్టెంట్, హీరోయిన్ నిక్కీ తంబోలి ఎప్పటికప్పుడు హాట్ హాట్ ఫొటోలతో రెచ్చిపోతోంది. మొదటి సినిమానే బోల్డ్ సినిమాను ఎంచుకున్నా ఆమెకు కాలం మాత్రం కలిసి రాలేదు అనే చెప్పాలి. అయినా తెలుగు-తమిళ కాంచన 3, తెలుగులో తిప్పరా మీసం వంటి సినిమాల్లో నటించింది. ఇలామూడు సినిమాలు కూడా కలిసి రాకపోవడంతో హిందీ వైపు ఆమె దృష్టి సారించింది. అలా ఆమె హిందీ బిగ్ బాస్ సీజన్ 14లో కూడా మెరిసింది. ఒకరకంగా ఆమెకు అక్కడే మంచి క్రేజ్ దక్కింది. ప్రస్తుతం ఒక పక్క మ్యూజిక్ వీడియోలు చేస్తూనే మరోపక్క ఆమె సోషల్ మీడియాలో అందాల ఆరబోతకు ఆసక్తి చూపిస్తోంది. తాజాగా తన ఎద అందాలను ఆరబోస్తూ నిక్కీ తంబోలీ షేర్ చేసిన ఫోటోలు.